www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -311 ఆదివారం 26 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

**రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం**

**భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు**



న్యూఢిల్లీ,జనవరి 25ప్రజావినికిడి,:
ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మిగతాది 2లో...


## బాలకృష్ణను వరించిన పద్మభూషణ్



**భారత గణతంత్ర దినోత్సవ వేళ పద్మపురస్కారాలు**
**ప్రజావ్యవహారాల్లో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ**



న్యూఢిల్లీ, జనవరి 25ప్రజావినికిడి,:
భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుందిు. మిగతాది 2లో...



# సంక్షేమ సంబరం

## నేటి నుంచే నాలుగు పథకాలకు శ్రీకారం

**గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక**

**అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..**

**అనర్హులకు చోటు దక్కొద్దు**

**పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష**



హైదరాబాద్,/జనవరి 25ప్రజావినికిడి,:
గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు.

## కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే



**ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు**
**- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే**
**లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం**
**-కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక**



## అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

హైదరాబాద్,జనవరి 25ప్రజావినికిడి,: తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

**- నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు**

## తెలుగు రాష్ట్రాల వారికి పోలీసు పతకాలు

**దేశవ్యాప్తంగా పోలీసు పతకాలకు 942 మంది ఎంపిక**

**746 మందికి పోలీస్ విశిష్ట సేవా, 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు**

**95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ మెడల్స్**

**తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా పురస్కారాలు**



జనవరి 25ప్రజావినికిడి,:
స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందులో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది.

## ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం



2లో

**: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్న ద్రౌపది ముర్ము

ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్య

భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం

## ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

## ఈ రిపబ్లిక్ డే మనకు మరింతప్రత్యేకం

**: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి తెలిపారు. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతుందన్నారు. ఇక భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

## భారత గణతంత్ర దినోత్సవ వేళ
# పద్మపురస్కారాలు



(మొదటి పేజీ తరువాయి)

కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.తెలుగు సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించింది.

కళల రంగంలో బాలకృష్ణకు (ఏపీ) పద్మభూషణ్ అవార్డు వచ్చింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను (ప్రజావ్యవహారాలు) పద్మశ్రీ వరించింది.మిరియాల అప్పారావు (కళలు-ఏపీ), కేఎల్ కృష్ణ (సాహిత్యం-ఏపీ), మాడుగుల నాగఫణిశర్మ (కళలు-ఏపీ), పంచముఖి రాఘవాచార్య (సాహిత్యం-ఏపీ) పద్మశ్రీ అవార్డు వచ్చాయి. కన్నడ నటుడు అనంతనాగ్‌కు (కళలు), తమిళ నటుడు అజిత్ కుమార్ (కళలు), తమిళ సీనియర్ నటి శోభనకు(కళలు), మహారాష్ట్రకు చెందిన శేఖర్ కపూర్ (కళలు), కేరళ హాకీ క్రీడాకారుడు శ్రీజేష్, ఢిల్లీకి చెందిన బబేక్ దేబ్రయ్ (సాహిత్యం), మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషి (ప్రజావ్యవహారాలు), బీహార్ నుంచి సుశీల్ కుమార్ మోదీ (ప్రజావ్యవహారాలు) పద్మభూషణ్ వచ్చాయి.కేంద్ర ప్రభుత్వం 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు వచ్చాయి.

### పద్మ అవార్డులు వచ్చింది వీరికే..

జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా
నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త
పి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు
ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు
హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు
జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త
విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు
రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు
సురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్
పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడు
లిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్య్ర సమరయోధురాలు
గోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు
సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్
మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య
బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు
వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలుబొమ్మలాట
పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్, గుజరాత్, చేనేత
విజయలక్ష్మి దేశ్‌మానే, కర్ణాటక, వైద్యం

# సంక్షేమ సంబరం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డ బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులిస్తోంది..మోడీ ఫోటో పెట్టాల్సిందే

కరీంనగర్,:జనవరి 25ప్రజావినికిడి,: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు.

రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు

**స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎర్రబెల్లి దయాకర్‌రావు**

వరంగల్,/జనవరి 25ప్రజావినికిడి,: స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి



సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. భూతిక దాడులు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నన్నపనేని నరేందర్ అన్నారు. కొండా సురేఖకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు. వరంగల్‌లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పట్టణంలో కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.



## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి - నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

హైదరాబాద్,జనవరి 25ప్రజావినికిడి,: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు.సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ఆదివారం 26 జనవరి 2025

# కుంభమేళాలో సన్యాసం తీసుకున్న నటి



న్యూఢిల్లీజనవరి 25(ప్రజావినికిడి,: : అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకుంది. జనవరి 24న మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్ గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకోచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమత నందగిరిగా మార్చుకుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రతారగా వెలుగు వెలిగింది మమత కులకర్ణి. తాను నటించిన కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కూడా ప్రేమ శిఖరంతో పాటు మోహన్ బాబు హీరోగా వచ్చిన దొంగా పోలీస్ చిత్రంలో నటించింది ఈ భామ. అయితే సడన్‌గా తాను నటనకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది. ఇక 20 ఏండ్ల క్రితం నటనను వదిలేసి విదేశాల్లో వెళ్లి స్థిరపడింది మమత.. తాజాగా మహకుంభమేళలో కనపడడం.. సన్యాసం తీసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.

# తాగుబోతుల భర్తలను భరించలేక ఒక్కటైన ఇద్దరు మహిళలు

గోరఖ్‌పూర్, జనవరి 25: భర్తలు పరమ తాగుబోతులు కావడంతో విసుగుచెందిన ఇద్దరు మహిళలు ఒక్కటయ్యారు. ఈ ఘటన యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగింది. కవిత అనే ఓ మహిళ.. గుంజా అలియాస్ బబ్లూ అనే మరో మహిళను పెళ్లాడింది. డియోరియోలో ఉన్న చోటీ కాశీ శివాలయంలో ఆ ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ ఇద్దరు మహిళల మధ్య పరిచయం ఏర్పడింది. అయితే భర్తలు తాగుబోతులు కావడంతో.. ఆ ఇద్దరు చాలా దగ్గరయ్యారు. తాగుబోతు భర్తల వల్ల ఇద్దరూ గృహహింసకు గురయ్యారు. ఆ బాధలు తట్టుకోలేక .. తమ మధ్య ఉన్న పరిచయాన్ని పరిణయంగా మార్చుకున్నారు. గుంజా అనే మహిళ.. పెళ్లి కుమారుడిలా మారింది. కవిత నుదిటిపై ఆమె సింధూరం పెట్టింది. దండలు మార్చుకున్నారు. గుడిలోనే ఏడు అడుగులు కూడా నడిచారు. తమ భర్తలు ఎప్పుడూ తాగి వచ్చి తమను వేధించేవారన్నారు. ఆ టెన్షన్ తట్టుకోలేక.. ప్రశాంతమైన ప్రేమ జీవితాన్ని గడపాలనుకుంటున్నట్లు ఆ మహిళలు తెలిపారు. ఓ జంటగా గోరఖ్‌పూర్‌లో జీవిస్తామన్నారు. త్వరలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకోనున్నారు. చాలా సాదాసీదాగా పెళ్లి జరిగినట్లు ఆలయ పూజారి ఉమా శంకర్ పాండే తెలిపారు.

# బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ వినూత్న నిరసన


### యమూనా నదిలో కేజ్రీవాల్ కటౌట్ ముంచి నిరసన
### యమూనా నదిని శుభ్రం చేస్తానని కేజ్రీవాల్ హామీ ఏమైందని చురకలు




న్యూఢిల్లీ,జనవరి 25(ప్రజావినికిడి,:
దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో అధికారంలో ఉన్న ఆప్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు తీవ్రమయ్యాయి. యమునా నది కాలుష్యంపై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ వినూత్నంగా నిరసన తెలిపారు. ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కటౌట్‌ను కలుషిత యమునా నదిలో ముంచారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై పోటీ చేస్తున్న పర్వేష్ వర్మ యమునా నది కాలుష్యంపై తన ప్రచారంలో దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పార్టీ నేతలు, మీడియాతో కలిసి రెండు బోటుల్లో యమునా నదిలోకి వెళ్లారు. 'నేను విఫలమయ్యా. నాకు ఓటు వేయవద్దు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయడంలో నేను విఫలమయ్యా' అని ఉన్న కేజ్రీవాల్ పెద్ద కటౌట్‌ను యమునా నదిలో పలుమార్లు ముంచారు. కాగా, ఈ సందర్భంగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ మండిపడ్డారు. కలుషిత యమునా నదిని శుభ్రం చేస్తామని ఇచ్చిన హామీని ఆప్ నెరవేర్చలేదని విమర్శించారు. 'తల్లి యమునా నీటిని మనం పూర్తిగా శుభ్రం చేయగలం. దానిని శుభ్రం చేయడం రాకెట్ సైన్స్ కాదు. యంత్రాల ద్వారా బురదను తొలగించాలి. మురుగునీరు, నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మించాలి. ప్రధాని మోదీ సబర్మతి నదీ తీరాన్ని నిర్మించినట్లే, యమునా నదీ తీరాన్ని కూడా అదే విధంగా నిర్మించవచ్చు. పదకొండు సంవత్సరాలు చాలా ఎక్కువ సమయం' అని వర్మ అన్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ భారీ కటౌట్‌ను పర్వేష్ వర్మ యమునా నదిలో ముంచిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# తాజ్‌మహల్ ప్రేమికులకు శుభవార్త

### ఎంట్రీ ఫీజు లేకుండానే ఉచిత ప్రవేశం



న్యూఢిల్లీ, జనవరి 25(ప్రజావినికిడి,: ప్రేమ సౌధం తాజ్ మహల్‌ను వీక్షించాలనుకునే పర్యాటకులకు గుడ్‌న్యూస్. వరుసగా మూడురోజుల పాటు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించకుండానే ఉచితంగానే ప్రవేశం కల్పించనున్నారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ 370వ ఉర్సు సందర్భంగా ఈ అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 26 నుంచి 28 వరకు మూడురోజుల పాటు ఉర్సు జరుగనున్నది. ఈ సందర్భంగా పర్యాటకులకు ఉచితంగా తాజ్ మహల్ అందాలను వీక్షించే అవకాశం కల్పించారు. ఏటా షాజహాన్ వర్ధంతి సందర్భంగా ఉర్సు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో మూడురోజుల పాటు పర్యాటకులు తాజ్ అందాలను చూసి అనుభూతి చెందే అవకాశం దక్కనున్నది. అదే సమయంలో సందర్శకులు షాజహాన్‌తో పాటు ముంతాజ్ ఒరిజినల్ సమాధులను చూసేందుకు వీలుంటుంది. ఇతర సమయాల్లో సందర్శకులకు ఈ అవకాశం ఉండదు. ఉర్సు సమయంలోనే ప్రత్యేకంగా అండర్‌గ్రౌండ్ ద్వారాలను తెరుస్తారు. ఈ సమయంలోనే పర్యాటకులకు షాజహాన్, ముంతాజ్‌ల సమాధులను చూసే అవకాశం వస్తుంది. ఉర్సు తొలిరోజు సమాధులను శుద్ధి చేసి ప్రార్థనలు చేస్తారు. రెండోరోజు సుగంధ ద్రవ్య పరిమిళాల వేడుకలు జరుపుతారు. అలాగే ఖవ్వాలీ జరుగుతుంది. 28న ఖురానా?ఖ్వనీ, ఖుల్ కార్యక్రమాలు నిర్వహించి చాదర్‌ను అలంకరిస్తారు. మొదటి చాదర్‌ను ఉర్సు కమిటీ అందజేస్తుంది.

# సైఫ్ దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం


### సైఫ్ బ్లడ్ శాంపిల్స్ సేకరణ సైఫ్ దుస్తులు, నిందితులు దుస్తులు స్వాధీనం



న్యూఢిల్లీ,జనవరి 25(ప్రజావినికిడి,: : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఇప్పటికే నటుడి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు.. తాజాగా సైఫ్ బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించారు. ఘటన సమయంలో ఆయన ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, నేరం జరిగిన రోజు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహబాద్ ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ జరిగిన ఘటనలో నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు ఉన్నాయని, అవి సైఫ్‌వేనా కాదా అని తెలుసుకునేందుకు పోలీసులు శాంపిల్స్‌ను కలెక్ట్ చేశారు. సైఫ్ దుస్తులు, రక్త నమూనాలతోపాటు నిందితుడి దుస్తులను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపించారు. ఇక దాడి కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. సైఫ్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన భార్య కరీనా కపూర్ పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కరీనా కపూర్ చెప్పిన వివరాలకు, ఘటన తీరుకు పొంతన కుదరలేదని తెలుస్తున్నది. సైఫ్ పై దాడి జరిగిన సమయంలో కరీనా ఇంట్లోనే ఉంది. ఇంట్లోకి ఒక వ్యక్తి ప్రవేశించాడని, పనిమనిషిపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో అతన్ని ప్రతిఘటించే క్రమంలో సైఫ్‌పై దాడి జరిగిందని కరీనా చెప్తూ వచ్చారు. దుండగుడిని గదిలో బంధించామని, తర్వాత అతడు తప్పించుకుపోయాడని పోలీసులకు చెప్పారు. అయితే, పోలీసులు సీన్ రీ క్రియేట్ చేయగా.. ఘటన తీరుకు, సైఫ్ ఇంట్లో వాళ్లు చెప్తున్న సమాచారానికి పొంతన లేదని తెలుస్తున్నది. కరీనా, పని మనిషిని వేర్వేరుగా విచారించి, తర్వాత ఇద్దరిని కలిపి విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అత్యంత భద్రతతో కూడిన అపార్ట్‌మెంట్‌లోకి కుటుంబ సభ్యులు లేదా పనివారి సాయం లేకుండా కొత్త వ్యక్తి ప్రవేశించే అవకాశం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చీనాబ్ వంతెనపై పరుగులు పెట్టిన వందేభారత్ రైలు

### విజయవంతమైన ట్రయల్‌రన్స్



న్యూఢిల్లీ, జనవరి 25(ప్రజావినికిడి,: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్‌పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్స్ నిర్వహించారు. ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రియాసి మధ్య కొంత మేర పెండింగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాట్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

# నిఘా నీడలో దేశరాజధాని


### కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు
### 15000 మంది పోలీసుల మోహరింపు..
### 70 కంపెనీల పారామిలటరీ బలగాలు



న్యూఢిల్లీ,జనవరి 25(ప్రజావినికిడి,:
గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్ (ఎఫ్‌ఆర్‌ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్‌ఆర్‌ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్‌ఆర్‌ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుం దన్నారు. సంసిద్ధతను నిర్ధారించడానికి హొటల్స్, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

# పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

### పెరుగుతున్న కేసుల సంఖ్య




ముంబై,జనవరి 25(ప్రజావినికిడి,: 5: :మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సింద్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సింద్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సింద్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.

# మిస్టరీ ఛేదించిన షాద్ నగర్ గర్ పోలీసులు..

## అంతరాష్ట్ర పాత నేరస్తుని అరెస్టు: జత బంగారు చెవి కమ్మలు, కాళ్ళ పట్టీలు ఒక ద్విచక్ర వాహనం ఒక సెల్ ఫోన్ స్వాధీనం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
తేదీ 20.01.2025 నాడు షాద్ నగర్ లోని శ్రీ సంగమేశ్వర లాడ్జి లోని రూమ్ 202 లో హత్య కాబడిన మహిళ పిట్టల శివనీల నేరస్థుడు అయిన ఆంధీ దేవదాస్ కొన్ని రోజులుగా కలిసి సహజీవనం చేస్తున్నారు . అయితే మృతురాలు శివనీల నిందితుడి తో ఇంకా ఎన్ని రోజులు నన్ను శారీరకముగా వాడుకుంటావ్, నన్ను పెండ్లి చేసుకుంటావా లేదా. నేను పోలీసు కేసు పెట్టి నిన్ను జైల్ కి పంపిస్తా అని అనడంతో అప్పుడు, నిందితుడు మృతురాలిని ఎండ్లి చేసుకుంటా, ఆ విషయం గురించి మాట్లాడాలి అని, ఆమె ను లాడ్జి కి పిలిపించి హత్య చేసిన కేసును ఛేదించి, నేరస్థున్ని అరెస్టు చేసి అతని వద్ద నుండి మృతురాలికి సంబందించిన జత బంగారు చెవి కమ్మలు, కాళ్ళ పట్టీలు ఒక ద్విచక్ర వాహనం మరియు ఒక సెల్ ఫోన్ను షాద్నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ఫిర్యాది వివరాలు**
గోల్కొండ లక్ష్మయ్య S/o అంజయ్య, వయస్సు 35 సం. కులం:ముదిరాజ్, వృత్తి: లేబర్ పని, R/o నర్సప్ప గూడ గ్రామం, నండిగాను మండలం, రంగా రెడ్డి జిల్లా.

**మృతురాలి వివరాలు:**
పిట్టల శివనీల W/o లేట్ కుమార్, వయస్సు 35 సం., కులం: ముదిరాజ్ వృత్తి: లేబర్ పని, %=/శీ% నర్సప్ప గూడ గ్రామం, నందిగామ మండలం, స్వస్థలం పిట్టలగడ్డ గ్రామం,కందివనం గ్రామం ఫరూక్నగర్ మండలం రంగారెడ్డి.

**ముద్దాయి వివరాలు:**
అంద్రి దేవదాసు %ూ/శీ% దుగ్గెన్న, వయసు 35 సంవత్సరాలు,కులం: %ాజ% మాదిగ, వృత్తి : ప్రైవేట్ వార్డెన్ కేసిసి ఇంటర్ కాలేజ్,కన్హ ఆశ్రమం,చేగురు, నందిగాం మండలం, స్వస్థలము. బండమీది అగ్రహారం గ్రామం, గోనెగండ్ల మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

**ముద్దాయి చరిత్ర**
నిందితుడు బీఏ డిగ్రీ మరియు డిప్లొమా %జుజుజు% చదివి, 2012 సం లో ఇంద్ర సుహాసిని ఆర్/ఓ గుంతకల్ తో పెళ్లి జరిగినది వీరికి ఇద్దరు ఆడ సంతానం అయితే సంసార విషయంలో మనస్పర్ధలు వచ్చి, ఇతడిని వదిలి తన భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయింది. ఆ తర్వాత కాంట్రాక్ట్ బేసిస్ పై జూనియర్ లైన్మెన్ గా పనిచేసినాడు.

**ముద్దాయి నేర చరిత్ర:**
1). క్రైమ్ నెంబర్: 184/2021 U/Sec 302, 201 ఇండియన్ పీనల్ కోడ్,గోనెగండ్ల పోలీస్ స్టేషన్,కర్నూల్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము.
ముద్దాయి జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తు బైలుప్పల గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళతో పరిచయం చేసుకొని సహజీవనం చేశాడు కొన్ని రోజుల తర్వాత ఆమె వేరే ఇంకొకరితో మాట్లాడుతుంది అని అనుమానం వచ్చి, తన మోటార్ సైకిల్ పై లక్ష్మి ని తీసుకు వెళ్ళి ఒక ప్రదేశం,ఆమె గొంతును రెండు చేతులతో అదిమిపెట్టి ఊపిరాడకుండా చేసి చంపివేసి ఆమె శరీరం పై గల బంగారం,వెండి వస్తువులను దొంగిలించి తీసుకొని, ఆమె శవాన్ని ఎవరైనా చూస్తే గుర్తుపడతారేమోనని, ఆనవాలు లేకుండా చేయాలి అని పెట్రోల్ పోసి తగలబెట్టాడు. ఇట్టి కేసు లో అరెస్టు అయ్యి ఆదోని జైలుకు పోయాడు.
%II%). క్రైమ్ నెంబర్ : 05/2024 U/Sec 452, 307, 506, ఇండియన్ పీనల్ కోడ్, 3 టౌన్ కర్నూల్ పోలీస్ స్టేషన్, కర్నూలు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.
ముద్దాయి మరల 2023 డిసెంబర్ నెలలో కర్నూల్ టౌన్, సిల్వర్ జుబ్లీ కాలేజీ దగ్గర గల ఒక టిపిన్ సెంటర్ లో ఉండే లక్ష్మీ తో పరిచయం చేసుకొని ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు.ఇట్టి విషయం ఆమె భర్త రమేశ్ కు తెలిసి వారిని కలవనియక పోవడంతో,తేదీ 04.01.2026 నాడు ఆమె భర్త అడ్డు తొలగించాలి అని వాళ్ళ ఇంటికి వెళ్లి తన భర్త రమేశ్ పై దాడి ఒక కత్తి తీసుకొని చేసి హత్యప్రయత్నం చేసినాడు. ఇట్టి కేసు లో అరెస్టు అయ్యి కర్నూల్ జైలుకు పోయాడు. ఆ ఆ తర్వాత కర్నూల్ 3-టౌన్ పోలీసు స్టేషన్ లో రౌడీషీటర్ ఓపెన్ చేశారు. పోలీసు వారి నిఘా ఎక్కువైందని, ఏక్కడికైన వెళ్ళి పనిచేసుకొని బతకదామని నిర్ణయించు కొని అందులో భాగంగా ఆగష్టు 2024 తెలంగాణ లో గల రంగా రెడ్డి జిల్లా, నందిగామ మండలంలో గల కన్హా ఆశ్రమం లోని కేసీసీ ఇంటర్ ప్రైవేట్ కాలేజ్ నందు వార్డెన్ గా జాయిన్ అయ్యి పనిచేస్తున్నాడు.
%iii%) క్రైమ్ నెంబర్:
63/2025 %U/Sec% 103, 303(2) భారతీయ నాగరిక సురక్ష, షాద్ నగర్ పోలీస్ స్టేషన్ సైబరాబాద్ (2)
ముద్దాయి పైన తెలిపిన రెండు కేసులానే తాను పనిచేస్తున్న కెసీసీ కాలేజ్ నందు హౌస్ కీపింగ్ పనిచేస్తున్న మృతురాలు పిట్టల శివ నీల,వయస్సు సం 34:, %=%/ నర్సప్ప గూడ తో కూడా పరిచయం చేసుకొని,తనకు పెండ్లి చేసుకుంటా అని మాయ మాటలు చెప్పి ఆమె తో కూడ సహజీవనంచేశాడు. అయితే మృతురాలు శివనీల నిందితుడి తో ఇంకా,ఏన్ని రోజులు నన్ను శారీరకముగా వాడుకుంటావు,నన్ను పెండ్లి చేసుకుంటావా లేదా,పోలీసు కేసు పెట్టి నిన్ను జైల్ కి పంపిస్తా అని అనడంతో ముద్దాయి మృతురాలిని పెండ్లి చేసుకుంటా మాయ మాటలు చెప్పి,ఆ విషయం గురించి మాట్లాడాలి అని ఆమె ను తేదీ 20.01.2025 నాడు ఉదయం 0900 గంటలకి షాద్ నగర్ కి పిలిపించి,తన యొక్క బైక్ పై శ్రీ సంగమేశ్వర లాడ్జి కి శివనీల ను తీసుకు పోయి,అక్కడ రూమ్ నం,202 తీసుకొని అందులో అమెను బలవంతంగా స్కార్ఫ్ తో మెడ చుట్టూ బిగ్గరు గా చుట్టి రెండు చేతులతో గట్టిగా లాగగా ఊపిరి ఆడక కళ్ళు తెరిచి, నాలుక కరుచుకొని చనిపోయింది. ఆమె శరీరం పై గల బంగారం, వెండి వస్తువులను దొంగిలించి కొని బైక్ పై పారిపోయినాడు.




**స్వాదీన పరుచుకున్న వస్తువులు**
1)రెండు బంగారపు కమ్మలు అందజ.
3 మాసాలు,
2) వెండి కాళ్ళ పట్టీలు-
01 జత అందజ తులలు 04,
4) CT బైక్ నెం 110.AP39LV5917,
5) మోటో కంపనీకి చెందిన ఫోన్ 4).
శ్రీ సంగమేశ్వర లాడ్జి , N.H.-7, షాద్ నగర్ నందుసం,202 గల తాళం చెవి.

**కేసును ఛేదించిన పోలీసుల వివరాలు:**
శ్రీఅవినాష్ మహంతి ఐపిఎస్ కమిషనర్ ఆఫ్ పోలీసు,సైబరాబాద్ స్వీయ పర్య వేక్షణలో,çoK.బి.రాజేశ్ డిసి పి శంషాబాద్, . శ్రీ .కె. రామ్ కుమార్ ADCPలాల్ అడక్ శంషాబాద్, శ్రీ. NCH. రంగస్వామి షాద్ నగర్.ఏసిపి షాద్నగర్ గార్ల అద్వర్యంలో, తేదీ 25.01.2025 రోజు కేసు విచారణాధికారి పి.విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్., షాద్ నగర్.పి ఎస్,కె.బల రామ్,ఎస్ ఐ అలాగే సిబ్బంది. జాకీర్,పిసి 1677.కరుణాకర్,పిసి 4327,నరేందర్ పిసి 3098,రాజేష్, పిసి 12750, సాయి చంద్ర పిసి 12752. రఫీ HG 415, రాఘవేందర్ HG 1617 సహకారంతో పై నిందితుడిని పట్టుకోవడం జరిగింది. ఇట్టి కేసు చెదనలో దాకచక్యంగా వ్యవహరించిన షాద్నగర్ పోలీసు అధికారులను అభినందించి వారికి3 తగిన రివార్డ్ లను పై అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుంది. అని అన్నారు

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ..

## భక్తులకు అన్నదానం చేసిన :,శ్రీజ, వెంకటరమణ గౌడ్ దంపతులు...





ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. 6వ వార్డు కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్నందుకు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ దంపతులను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రంధాలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన క్యాసెట్ శ్రీనివాసు ను కూడా సన్మానించారు. అనంతరం అన్నారం గ్రామానికి చెందిన శ్రీజ, వెంకటరమణ గౌడ్ దంపతులు దేవాలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, సతీష్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారతమాత విగ్రహ ఊరేగింపు ర్యాలీ..




ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :
భారతమాత హారతి కార్యక్రమంలో భారతమాత విగ్రహ ఊరేగింపు ర్యాలీనీ ప్రసాద్ ఐమాక్స్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైంది. గత 8 ఏండ్ల నుండి ఈ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,11 మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేశబోయిన శ్రీధర్, సుధాకర్ మల్లేష్, మిస్ మనీలా,శాంతి కుమార్, రణీత్, భాను ప్రకాష్, మీర్జా, అంజన్ కుమార్,అమంత్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.


# గూడూరు హరికుమారి ని కఠినంగా శిక్షించి రిమాండ్ కు పంపాలి..

## నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



ప్రజావినికిడి, (ముషిరాబాద్): సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ప్రెసిడెంట్ మంజుష సఫిల్ గూడ, సీతారాం నగర్, ఆర్తి ఎన్క్లేవ్ లో నివాసం ఉంటున్న గూడూరు హరికుమారి, అదే ఆర్తి ఎన్ క్లేవ్ లో నివాసం ఉంటున్న మంజుష దళిత మహిళ కావడంతో కులం పేరుతో దూషిస్తూ, మానసికంగా వేధిస్తున్నదని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆరోపించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు హరి కుమారి పై గతంలో నేరేడ్మట్ పోలీస్ స్టేషన్లో సిఐ, ఆ పరిధిలో గల ఏసీపీకి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. వారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ, బైండోవర్ చేసినప్పటికీ,మూడు ఎఫ్ఐఆర్ కేసులు, పిటీ కేసులు పెట్టినప్పటికీ ఆమెలో మార్పు రాకపోగా మా నేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూషని ఈ మధ్యనే చంపాలని ప్రయత్నం చేసిందన్నారు.అంతే కాకుండా కరెంటు పాస్ చేసి చంపాలని ప్రయత్నం చేయడం, దారిలో వేడి నీళ్లు పోయడం,సర్ఫు నీళ్లు పోయడం,అడ్డంగా నుంచుని కొట్టడం, తిట్టడం,భయంకరంగా కులం పేరుతో దూషిస్తూ చిత్రహింసలకు గురి చేయడంతో మా నేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష ప్రాణ భయంతో వణికి పోతున్నారని అన్నారు.కావున పోలీస్ డిపార్ట్మెంట్, రాష్ట్ర సీఎం, మంత్రులు, జడ్జి, జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు స్పందించి ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరు హరి కుమారిని తక్షణమే పోలీస్ డిపార్ట్మెంట్ స్పందించి,కస్టడీలోకి తీసుకొని, రిమాండ్కు తరలించి కంచర్ల మంజూషకు న్యాయం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో సింగరాజు శ్యామల, భోగినేని వరలక్ష్మి, బత్తుల సుజాత, వేముల స్వరూప,మైల సురేఖ,యాసమ్ ఈశ్వరమ్మ, నాగ బత్తుల మంగాదేవి, కొత్తపల్లి శారదా,గైని లక్ష్మీబాయి,దమ్మక్క, రాజేశ్వరి,లక్ష్మీ,రేఖ, రేణుక, శ్రీలత,స్నేహ, శిరోమణి,నిర్మల, నాగమణి,పద్మ, రాధా, మిరియాల నాగమణి, సుజాత, రాణి, లక్కోజు వెంకటలక్ష్మి, సంధ్యా ,పూనేం సీతక్క,శాంత కుమారి,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సదాశివేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్ర ఆవిష్కరణ..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 25, ఎల్బీనగర్ శివగంగ కాలనీలోని శ్రీశ్రీశ్రీ సదాశివేశ్వర ఆలయ 13వ వార్షి క బ్రహ్మోత్సవాల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయికోటి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించారు. ఫిబ్రవరి 25,26,27 మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ అన్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా 25వ తేదీన విగ్నేశ్వర పూజ, ధ్వజారోహణం,అగ్ని ప్రతిష్ఠ,26 వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని ఉదయం మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకం అర్చనలు,సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి లింగోద్భ వ కాలం వరకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము,శ్రీ సదాశివేశ్వర పార్వతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం,27వ తేదీ మహా కుంభాభిషేకం,పూర్ణా హుతి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం కాలనీ పురవీధుల గుండా పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిసున్నట్లు అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ తెలిపారు.ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో కాలనీవాసులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ జీవి సాగర్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,కపిల్ చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ మాజీ అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్, సుబ్బారావు ,శ్రీనివాస్ గౌడ్,వెంకట రాముడు, సుధాకర్ రెడ్డి, వృషబనాధం, రత్నకుమార్,భిక్షపతి రావు,వీరస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్

హైదరాబాద్,:జనవరి 25(ప్రజావినికిడి,: ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడించారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్? నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ డివైజ్?లు, హార్డ్ డిస్క్?లను ధ్వంసం చేసినట్లు ఈ ముగ్గురూ విచారణలో అంగీకరించినట్టు పోలీసులు ఇప్పటికే పేర్కొన్నారు.

# విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్

## వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు

## జగన్‌తోనే మాట్లాడకే నిర్ణయం తీసుకున్నా : విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ,:జనవరి 25(ప్రజావినికిడి,:
రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు విజయసాయిరెడ్డి తన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లుగానే శనివారం నాడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా, తన రాజీనామాను ఉపరాష్ట్రపతి వెంటనే ఆమోదించారని విజయసాయిరెడ్డి తెలిపారు. అనంతరం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. లండన్ పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. వెన్నుపోటు వ్యాపారాలు, వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. రాజకీయాల నుంచి కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా మీద ఎలాంటి ఒత్తిడి లేదు. ఏదైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కొనే తత్వం నాది. కేసులకో, ఎవరికో భయపడే వ్యక్తిని కాదు. భయమనేది నా బ్లడ్ లోనే లేదు. పదవికి న్యాయం చేయడం లేదని భావించి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. ఎవరికైనా దమ్ముంటే నేను డబ్బులు తీసుకుని రాజీనామా చేసినట్లు నిరూపించండి' అని విజయసాయిరెడ్డి సవాల్ విసిరారు.. తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు. బీజేపీలో ఎంపీ కావడం, గవర్నర్ పదవి ఆశించడం లాంటి ఉద్దేశంతో రాజీనామా చేయలేదు. విదేశాల్లో పర్యటించా, ఎన్నో విషయాలు నేర్చుకున్నా. విజయసాయిరెడ్డి విశాఖపట్నం దోచేశాడని ప్రచారం జరిగింది. మంచి పౌండ్, ప్రాస ఉందని బాగా ప్రచారం చేశారు. కూతురు, అల్లుడు వాళ్లకు బాగానే ఆస్తులున్నాయి. వారి వ్యాపారాలతో నాకు లింక్ పెడితే చేసేదేం లేదు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు మరోసారి చెబుతున్న. వైసీపీ 2019లో 151 సీట్లు నెగ్గింది, 2024లో 40 శాతం ఓటింగ్ సాధించింది. అత్యంత ప్రజాధరణ కలిగిన నేత జగన్. నాలాంటి వాళ్లు 1000 మంది పార్టీని వీడినా జగన్ కు ఎలాంటి నష్టం లేదని' విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

## కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా

## బండి సంజయ్ సమక్షంలో బీజేపీలోకి..



కరీంనగర్,జనవరి 25(ప్రజావినికిడి,: కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కి బిగ్‌షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా చేశారు. శనివారం బీజేపీలో చేరనున్నారు మేయర్ సునీల్‌రావు. మేయర్‌తోపాటు మరో 10మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. బండి సంజయ్ సమక్షంలో వీళ్లంతా బీజేపీ గూటికి చేరబోతున్నారు. బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు. అవినీతిని భరించలేకే పార్టీ వీడుతున్నట్లు చెప్పారు. రివర్ ఫ్రంట్, స్మార్ట్ సిటీ.. ఇతర పనుల్లో అవినీతి జరిగిందని..ఆ అవినీతి నేత పేరును త్వరలోనే వెల్లడిస్తానన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా తన చేతిలో ఉందంటోన్న సునీల్‌రావు.. అవసరం వచ్చినప్పుడు గుట్టు విప్పుతానని టీవీ9తో చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. బీఆర్ఎస్‌కు 24 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో పది మంది పార్టీ వీడారు. దీంతో బీఆర్ఎస్ బలం 14కు పడిపోనుంది. బీజేపీకి ఇప్పటివరకు 16 మంది కార్పొరేటర్లు ఉండగా బీఆర్ఎస్ నుంచి 10 మంది చేరుతుండటంతో కమలం పార్టీ బలం 26కు చేరుతుంది. కాంగ్రెస్‌కు 12 మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 8 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈనెల 26తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. ఈ సమయంలో మేయర్, కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్‌కు తనకు గ్యాప్ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వలసలు మొదలవడం కరీంనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కమలం పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది.

# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు

**పునర్నిర్మాణం దిశగా ఎపి పరుగులు**
**అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం**
**దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు**
**మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే**
**హైదరాబాద్‌లు అలాగే అభివృద్ది చేశా**
**బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక**
**విధ్వంసం చేసిన వారే ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు**
**విజయసాయి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం**
**మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వివరణ**



అమరావతి,జనవరి 25(ప్రజావినికిడి,:
ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవన్నారు. ప్రజావేదికతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు సాగిందన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపిఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు. మళ్ళీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నానని... మళ్ళీ పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. అందువలనే మనం ముందు వీటిపై దృష్టి పెట్టాలి.. వీటితో పాటు పరిశ్రమలు కూడా తెచ్చుకోవాలన్నారు. మన ఫ్రెండ్ షిప్, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రూ.95 వేల కోట్లతో ర్గి÷నైరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. ఆరు నెలల్లో డీపీఆర్ రెడీ అవుతుంది. అతిపెద్ద ర్గి÷నైరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మొదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛేంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుందని అన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చే విమానాలూ తగ్గిపోయాయి. వారికి ఇచ్చే రాయితీలూ జగన్ ఆపేశారు. నేను మళ్లీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నా. వీటిని మళ్లీ పునర్నిర్మాణం చేస్తున్నా. అందువల్ల ముందు వీటిపై దృష్టి పెట్టాలి. వీటితోపాటు పరిశ్రమలూ తెచ్చుకోవాలి. ఏపీలో పర్యాటక రంగం పెరగాలి. వ్యవసాయంలోనూ డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలి. ఆక్వా కల్చర్‌ను పెంపొందించాలి. దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, దీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం

# నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

హనుమకొండ జనవరి 25(ప్రజావినికిడి,:
లక్ష రూపాయలకు నాలుగు రెట్లు అధికంగా నోట్లు అందజేస్తామని ఆశ చూపిస్తూ నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడుతున్న ఎనిమిది మంది గల ముఠా సభ్యులను కెయుసి పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38 లక్షల 84 వేల రూపాయలతో పాటు, 21 లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, కారు, ఆటో, తొమ్మిది సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన మణికాల కృష్ణ, హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం, కేశవాపూర్‌కు చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్, కర్నూలు జిల్లా, వేల్పనూరు మండలం, కుర్వపేటకు చెందిన బిజిని వేముల వెంకటయ్య, భద్రాద్రి కొతగూడెం జిల్లా, బుర్గాంపాడ్ మండలం, నక్రిపేట తండాకు చెందిన దరామ్సోత్ శ్రీను, ఇదే తండాకు చెందిన తేజావత్ శివ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ముల్కలపల్లి మండలం, ముకమామిడికి చెందిన గుగ్లోత్ వీరన్న, హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం,కేశవాపూర్‌కు చెందిన ఉడుతా మల్లేష్, హనుమకొండ జిల్లా, హుజూరాబాద్ మండలం, పెద్దపాపయ్యపల్లికి చెందిన ఎర్రగొల్ల అజయ్‌లను పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడని తెలిపారు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే అదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేశాడని తెలిపారు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని, అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడని తెలిపారు. తనకు ఎవరైనా లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండింతలు ఇస్తానని, ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడని తెలిపారు.
ఇదే తరహాలో మిగిలిన నిందితులను నమ్మించి, ఈ మోసాలకు తెగబడ్డాడని తెలిపారు. ఇద్దరు నిందితుల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో కెయుసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కలిసి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్నారని తెలిపారు. ఈ తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనిఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతోపాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించి, అదుపులోకి తీసుకుని విచారించగా నిందితులంతా తమ నేరాన్ని అంగీకరించారని తెలిపారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడితో కలిసి తెల్లకాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలుమార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవిపేట పోలీస్ స్టేషన్‌ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదయ్యాయని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కెయుసి ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హెూంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# 31న ఉస్మానయా ఆసుపత్రికి శంకుస్థాపన

హైదరాబాద్:జనవరి 25(ప్రజావినికిడి,:
రానున్న వం దేళ్ల అవసరాలకు తగినట్లు పూర్తి ఆధునిక వ సతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధిం చి ఏ విషయంలోనూ రాజీపడొద్దని ఆయన అధికారులకు సూచించారు. ఉస్మానియా ఆ సుపత్రి నిర్మాణానికి ఈ నెల 31వ తేదీన ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి శనివారం స మీక్ష నిర్వహించారు. ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు బోధన సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులకు వేర్వురుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోనూ పూర్తి నిబంధనలు పాటించాలని సిఎం రేవంత్ రెడ్డి సూ చించారు. ఆసుపత్రి భవన నిర్మాణాలు, పా ర్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సిఎం తెలిపారు. ఆసుపత్రికి రాకపోకలు సాగించేలా నలువైపులా ర హదారులు ఉండాలని అవసరమైనచోట ఇత ర మార్గాలను కలిపేలా అండర్‌పాసులు ని ర్మించాలని సిఎం సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు,



పరామర్శకు వ చ్చే వారి వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలన్నారు.మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతోడార్మెంటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీపిలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పిల్లలు విదేశాల్లో స్థిరపడుతుండడంతో వారు వచ్చేందుకు రెండు, మూడు రోజులు పడుతోందని అప్పటివరకు మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ నిర్మాణాలు ఉండాలని సిఎం సూచించారు. అవయవాల మార్పిడి అత్యవసర సమయాల్లో రోగుల తర లింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌ను వినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం చేపట్టాలని సిఎం ఆదేశించారు.ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలని, ఆసుపత్రికి వచ్చామన్న భావన ఉండకూడదని సిఎం సూచించారు. ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు, చేర్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకోచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

## రాజాసాబ్‌లో నా పాత్రను
# ఊహించలేరు



నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



## తిరుమలను దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.




# 'గాంధీ తాత చెట్టు'టీమ్‌ను అభినందించిన చరణ్

### చరణ్ మేకోవర్ చూసి అభిమానులు ఫిదా
### నెట్టింట వైరల్‌గా మారిన చరణ్ న్యూలుక్




ప్రముఖ కథానాయకుడు రామ్‌చరణ్ ప్రస్తుతం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నాడు. పల్లెటూరిలో జరిగే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో జరిగే పీరియాడిక్ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ క్రీడాకారుడిగా ఓ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తాడని తెలిసింది. ఆయన గత కొద్ది రోజులుగా ఈ లుక్‌కు సంబంధించిన మేకోవర్‌లో ఉన్నాడు. అయితే 'గేమ్ ఛేంజర్' విడుదల తరువాత చరణ్ ఎటువంటి ఈవెంట్‌కు హాజరు కాలేదు. అయితే తాజాగా రామ్‌చరణ్ లేటెస్ట్ లుక్ బయటికొచ్చింది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ కూతురు సుకృతి బండ్రెడ్డి నటించిన 'గాంధీ తాత చెట్టు' ఈ శుక్రవారం విడుదలైంది. ఈ సినిమాకు మంచి స్పందన వస్తుండటం, ప్రత్యేకంగా ఈ చిత్రంలో లీడ్ రోల్‌లో యాక్ట్ చేసిన సుకృతికి ఆమె నటనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రామ్‌చరణ్‌తో పాటు ఆయన సతీమణి ఉపాసన 'గాంధీ తాత చెట్టు' టీమ్‌తో పాటు సుకృతిని ప్రత్యేకంగా అభినందించారు. ఇక ఈ ఫోటోస్‌లో రామ్‌చరణ్‌ను చూసిన ఆయన అభిమానులు లుక్ అదిరిపోయింది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# ఇండస్ట్రీలో నెపోటిజం ఉంది

సిని పరిశ్రమలో నెపోటిజం (బంధు ప్రీతి) ఉందనే విషయాన్ని ఎవరైనా అంగీకరిస్తారు. ఎంతో మంది స్టార్ కిడ్స్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయ్యారు. మరికొందరు క్లిక్ కాలేక కనుమరుగయ్యారు. ఇదే అంశంపై టాలీవుడ్ హీరో మంచు విష్ణు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ పరిశ్రమలో నెపోటిజం ఉందనే విషయాన్ని తాను కూడా అంగీకరిస్తానని విష్ణు తెలిపారు. అయితే నెపోటిజం అనేది కేవలం ఎంట్రీకి మాత్రమే ఉపయోగపడుతుందని చెప్పారు. ట్యాలెంట్ ఉంటేనే జనాలు ఎంకరేజ్ చేస్తారని... లేకపోతే ఇండస్ట్రీలో నిలబడటం చాలా కష్టమని అన్నారు. మన కష్టం మీదే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని చెప్పారు. తన తొలి సినిమా ఫ్లాప్ అయినప్పటికీ... తనలో ఏదో ట్యాలెంట్ ఉందని ఆడియన్స్ గుర్తించారని... తనను హీరోగా అంగీకరించారని తెలిపారు. అందువల్లే తాను ఇన్నేళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే సొంత బ్యానర్ లో మంచు విష్ణు 'కన్నప్ప' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విష్ణు, మోహన్ బాబుతో పాటు పలువురు స్టార్లు నటిస్తున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ కూడా ఈ సినిమాలో కనిపిస్తారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం ఈ ఏడాది ఏప్రిల్ లో విడుదల కాబోతోంది.

# ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు



న్యూఢిల్లీ: బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండించారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడించింది. హారో వ్యూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్కులు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు. బ్రిటన్‌లోని పలు సినిమా హాళ్లలో ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను నిలిపివేసిన అంశాన్ని పరిశీలించామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ తెలిపారు. భావ స్వేచ్ఛ, భావ ప్రకటనను వేరుగా చూడరాదన్నారు. చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న వారిపై బ్రిటన్ సర్కారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని సిక్కుల వ్యతిరేక చిత్రంగా భావిస్తున్నామని సిక్కు ప్రెస్ అసోసియేషన్ ఓ ప్రటకనలో పేర్కొన్నది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.